***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేదీ : 12 నవంబర్, 2019.

## అరెస్టులకు ఖండన

రాష్ట్రంలో ఇసుక సమస్యను పరిష్కరించాలని కోరుతూ వామపక్షాలు ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడలో ఈ రోజు తలపెట్టిన "ఇసుక మార్చ్"ను భగ్నం చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టిన వామపక్షాల కార్యకర్తలను కనక దుర్గ వారధి వద్ద ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని వామపక్షాలు (సిపిఐ, సిపిఐ(యం), సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(యంఎల్), యంసిపిఐ(యు), సిపిఐ(యంఎల్) లిబరేషన్, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ, యస్‌యుసిఐ(సి), ఫార్వర్డ్‌బ్లాక్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ) ఖండిస్తున్నాయి.

పోలీసు వలయాన్ని ఛేదించి కృష్ణా నదిలో ఇసుక త్రవ్వి బయటకు వస్తున్నప్పుడు సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పోలారి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సి.హెచ్.బాబూరావులతోపాటు అనేకమంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

ఇసుక మార్చ్ ప్రారంభానికి ముందే వారధి దగ్గరకు చేరుకున్న సిపిఐ నాయకులు ఓబులేశు, సిపిఐ(ఎం) నాయకులు డి.వి.కృష్ణ, బోజెడ్ల నాగేశ్వరరావు, నాగోతి ప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి నర్సింహారావు తదితరులను ముందస్తు అరెస్టులు చేశారు.

ఈ అరెస్టులను వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

ఇసుక సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అఖిలపక్షాలతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని, ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని, పనులు కోల్పోయిన నిర్మాణ రంగ కార్మికులకు రు.25,000/-లు ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు రు.20 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

జె. ప్రభాకర్

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి
వామపక్ష పార్టీల తరపున